జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 16 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 8

## భద్రాచలం సిఆర్ పిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిఆర్పిఎఫ్ కమాండెడ్ రితేష్ ఠాగూర్



**భద్రాచలం, ఆగస్టు 15,ప్రజాజ్యోతి :** ఏజెన్సీ ప్రాంతంలో నక్సలిజాన్ని పూర్తిగా అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 141 సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన

మిగతా 2 లో...

# ప్రతి బాధితుడికి న్యాయం చేకూరినపుడే సాధించుకున్న స్వాతంత్ర్యానికి సార్ధకత..

### ఎస్పీ రోహిత్ రాజు

- జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ






**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** స్థానిక ఎస్పీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పి రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలి బ్రిటిష్ వారితో పోరాడి మనకు సమకూర్చిపెట్టిన ఈ స్వాతంత్ర్య భారతదేశం నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు సమాజానికి మన వంతు సేవలను ఏ విధంగా అందజేయాలో గుర్తు చేస్తాయని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే

మిగతా 2 లో...



## నేటి యువతరం నైతిక విలువలు, శ్రమ సాంకేతికతతో దేశాభివృద్ధికి తోడ్పడాలి

- 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే జారె
- తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె.



**దమ్మపేట, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను అంకంపాలెం గ్రామానికి బదిలీ చేసిన సందర్భంలో ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ హాజరై నూతన కళాశాలను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అక్కడే నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్

మిగతా 2 లో...

## భద్రాద్రిలో అంబరాన్నంటిన పంద్రాగస్టు సంబరాలు

- ఐటీడీఏ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పీవో రాహుల్



**భద్రాచలం, ఆగస్టు 15,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో పంద్రాగస్టు సంబరాలు శుక్రవారం అంబరాన్నంటాయి. భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో ఎంపీఐ సంగం వెంకటపుల్లయ్య, ఐటీడీఏ ప్రాంగణంలో ఐటీడీఏ పీవో రాహుల్, ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కోర్టు ఆవరణలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ అధికారి రాజేందర్, ఆలయ ఈవో

మిగతా 2 లో...



## పంద్రాగస్టు నాడే పీవో పండంటి బిడ్డకు తండ్రి

### - సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం

**భద్రాచలం ,ఆగస్టు 15,ప్రజాజ్యోతి :** నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నది ఆనాటి ప్రభుత్వ ఆసుపత్రుల దైన్యస్థితిపై ఓ సినీ గేయ రచయిత రాసిన పాత పాట అది. నేడు ఈ పాటకు పదాలు మారాయి.స్వరం కూడా మారింది. సామాన్యుల నుంచి, ఐఏఎస్ ల వరకు ప్రభుత్వ దవాఖానాకు పయనం కడుతున్న రోజులు వచ్చేసాయి. ఇది పచ్చి నిజం. ఇందుకు సజీవ సాక్ష్యం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ పురుడు పోసుకుంది. కచ్చితంగా ఆగస్టు 15 రోజునే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.ఈ చూడాముచ్చటైన సంఘటన తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతానికే పెద్దదిక్కు. ప్రసవాల విషయంలో ఆసుపత్రికి పెద్ద రికార్డే ఉంది. ఇది మూడు రాష్ట్రాల



మిగతా 2 లో...

## భద్రాద్రిలో అంబరాన్నంటిన పంద్రాగస్టు సంబరాలు

(మొదటి పేజీ తరువాయి...)

కార్యాలయంలో ఈవో రమాదేవి, సీఐ కార్యాలయంలో సీఐ నాగరాజు, ట్రాన్స్కో డీఈ కార్యాలయంలో డీఈ జీవన్ కుమార్, జీసీసీ కార్యాలయంలో జీఎం సమ్మయ్య, తహశీల్దార్ కార్యాలయంలో ధనియాల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఈదయ్యలతో పాటు పంచాయతీ కార్యాలయంలో ఈవో శ్రీనివాసరావు, ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పంద్రాగస్టు వేడుకల్లో పీవో రాహుల్ మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో దేశసమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి అసువులు బాసిన జాతిపిత మహాత్మగాంధీ, పండిట్ జవహర్లాల్ నెహ్రూ వంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్యం సాధించాకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

## ప్రతి బాధితుడికి న్యాయం చేకూరినపుడే సాధించుకున్న స్వాతంత్ర్యానికి సార్థకత...

(మొదటి పేజీ తరువాయి...)

ప్రతి బాధితుడికి సమన్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి సార్థకత అని గుర్తుచేశారు. భిన్న భాషలు, విభిన్న జాతి, మతాల కలయిక మన భారత దేశం అని, ఇన్ని విభిన్న సంస్కృతి, సాంప్రదాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం, ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని, భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు. ప్రతిఒక్కరూ తమ పనిని మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, ప్రజలు పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని, మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్పి ఇన్స్పెక్టర్లు సీ.హెచ్.శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్ డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి యువతరం నైతిక విలువలు, శ్రమ సాంకేతికతతో దేశాభివృద్ధికి తోడ్పడాలి





(మొదటి పేజీ తరువాయి...)

కమిటీ చైర్మన్ వాసం రాణి, దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

**దమ్మపేట సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే జారె**

దమ్మపేట మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే జారె విద్యార్థులతో కలిసి పతాకావిష్కరణ చేసి వారిలో దేశభక్తి సేవాభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్యం అనేక త్యాగాల ఫలితమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కలల భారత నిర్మాణం కోసం ప్రతీ పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. యువతరం నైతిక విలువలు శ్రమ సాంకేతికతతో దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

# పంద్రాగస్టు నాడే పీవో పండంటి బిడ్డకు తండ్రి

(మొదటి పేజీ తరువాయి...)

పేదోళ్ల పెద్ద ఆసుపత్రి. ఇక్కడ ప్రతిరోజు ఓపి పెద్ద సంఖ్యలోనే ఉంటుంది. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పేదల నుంచి, పెద్దల వరకు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు

**సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం...**

సర్కార్ దబాఖానాలో ఐఏఎస్ సతీమణి పురుడు పోసుకున్న సంఘటన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ సతీమణి మనీషా రాహుల్ నిండు గర్భిణి. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు సాధారణ డెలివరీ అవుతుందేమోనని వేచి చూశారు. కానీ అలా జరగకపోవడంతో ఆపరేషన్ చేయడంతో శుక్రవారం ఉదయం 3.16 నిమిషాలకు పండంటి మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. పిఓ రాహుల్ తండ్రి అయ్యారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయినప్పటికీ...బి.రాహుల్ ప్రైవేట్ ఆసుపత్రులకు



వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో తన సతీమణికి ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్ర ఆశ్చర్య పడుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలిగేందుకు ఇటువంటి చర్యలు ఉపక్రమిస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు

**పంద్రాగస్టు నాడే పండంటి బిడ్డకు పీఓ తండ్రి ...**

ఆగస్టు15 తెల్లవారుజామున, అందులోనూ శుక్రవారం, స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఐటిడిఏ పిఓ పండంటి మగ బిడ్డకు తండ్రి అయ్యారు. పిఓ రాహుల్ అంటేనే ప్రతి విషయంలో ఒక స్పెషల్ ఉంటుంది. పేరు బలమో ఏమో కానీ అన్ని అంశాల్లో కూడా పిఓది ప్రత్యేక శైలి. భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యలో తనదైన శైలిలో మార్పు చూపించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రోవ రాహుల్ సృష్టి ట్రైబల్ మ్యూజియం అద్దం పడుతోంది. వారి సతీమణి మనిషా కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే. వీరిది ప్రేమ వివాహం. పిఓ సతీమణి చక్కని పెయింటర్ కూడా. వీరిద్దరిది అన్యోన్య దాంపత్యం. చూడ ముచ్చటైన ఈ జంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకోవడం అందరి చేత ప్రసంశింపజేసింది. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.జితేష్ పాటిల్ సతీమణికి కూడా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన విషయం విధితమే. భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ సతీమణి మనిషా రాహులకు ప్రసవంకు గైనిక్ డాక్టర్స్ డా. సాత్విక, డా. శంషాద్ మత్తు వైద్యురాలు డా.కౌండిన్య, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. క్రాపా విజయ్,

**మిడ్ వైఫ్ విజయం శ్రీ, పుష్పలత**

హెడ్ సిస్టర్స్ రాజ్యలక్ష్మి, సునీత, కళ్యాణి, ఓ.టి అటెండెంట్స్ నిర్మల, సుజాత, ఖాజా, శివ డా. సైదులు,డా. చైతన్య, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ తదితరులు వైద్య సేవలు అందించారు. ఇదిలా ఉండగా పండంటి మగ బిడ్డకు తండ్రి అయిన ఐటీడీపీఓ రాహుల్ ఐఏఎస్ కు ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు గారు, వివిధ యూనిట్ అధికారులు స్వీట్ తినిపించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.

## భద్రాచలం సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి...)

సిఆర్పిఎఫ్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ మాట్లాడుతూ స్వాతంత్రం సాధించడానికి స్వాతంత్ర సమరయోధులు నిర్వహించిన పాత్రను కొనియాడుతూ సీఆర్పీఎఫ్ కుటుంబ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా 2025 సంవత్సరంలో శౌర్యానికి పోలీసు పథకం, మెటీరియస్ కి సర్వీస్ పథకం, సర్వీస్ పథకాలకు ఎంపికైన వారి పేర్లను ప్రకటించారు. ఉత్సవాలలో భాగంగా సిఆర్పిఎఫ్ జవానులలో ఐక్యత మరియు క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి హర్ గర్ తిరంగా అభియాన్ తిరంగ్ మోటార్ సైకిల్ ర్యాలీ తోపాటు వాలీబాల్ టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. దేశంలో సామరస్యం స్నేహం మరియు సామూహిక గర్వానికి ప్రత్యేకగా స్వీట్స్ సైతం పంపిణీ చేశారు.

## పురుగుల మందు తాగి యువతి మృతి

- అందుబాటులో లేని వైద్య అధికారులు
- సకాలంలో వైద్యం అందక పోవడమే కారణం కుటుంబం సభ్యులు.

**గుండాల, ఆగస్టు15, ప్రజాజ్యోతి :** గుండాల మండల పరిధిలో చీమల గూడెం గ్రామానికి చెందిన ఓ యువతి నిశ్చితార్థం ఆగిపోయిందని ఆ యువతి మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని శుక్రవారం చోటుచేసుకుంది ఎస్సై. సైదా రాహుప్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చీమల గూడెం గ్రామానికి చెందిన అరెం గౌతమి (22)అదే గ్రామానికి చెందిన ఓ యువకుడుతో ఆరు నెలల క్రితం పెళ్లి సంబంధం కుదిరింది నిశ్చితార్థం జరిగే క్రమంలో వివిధ కారణాలవల్ల ఆగిపోయింది అప్పటినుండి తీవ్ర మనస్థాపానికి గురై శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగింది గమనించిన కుటుంబ సభ్యులు గుండాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యం అందిస్తున్నక్రమంలో మృతి చెందింది ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించారు. సకాలంలో వైద్యం అందలేదని. పురుగుల మందు తాగి యువతి ఆసుపత్రికి తీసుకురాగా ఇద్దరు ప్రభుత్వ వైద్యులు లేరని సకాలంలో వైద్యం అందలేదని దీంతో మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపణ. దీనిపై ఉన్నతాధికారులు చర్య తీసుకుని మాకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుచున్నారు

## అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి,ఆగస్టు 15, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం జరిగింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహాలక్ష్మి మాట్లాడుతూ, ఇవాళ భారతదేశానికి స్వాతంత్ర్యం అమలులోకి వచ్చిన రోజు అని, మన రాజ్యాంగం ప్రపంచంలో అతి సుదీర్ఘమైన రాజ్యాంగంగా పేరు పొందిందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రభుత్వ వ్యవస్థ నిర్మాణం, విధానాలు, అధికారాలు, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, పౌరుల విధులను స్పష్టంగా నిర్దేశించిందని అన్నారు. ఈ మహత్తరమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ను కొనియాడారు. భారతదేశం అన్ని వర్గాలు, మతాలు, కులాల వారికి సమాన స్వేచ్ఛను అందించిన గొప్ప దేశమని, ఇది విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే మన స్వేచ్ఛ అని, ఆ అమరవీరులందరికీ జోహార్ అన్నారు. మండల ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో పుల్లారావు, మండల విద్యా వనరుల అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎస్ఐ చంద్రశేఖర్ పోలీస్ స్టేషన్లో, వైద్యురాలు ప్రియాంక ఎర్రగుంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు.





# శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చర్ల, ఆగష్టు 15 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం తేగడ గ్రామంలో గల శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు చాలా ఉత్సాహంగా జరిగాయి. ముందుగా జాతీయ పతాకాన్ని తల్లిదండ్రులచే ఎగురవేశారు విద్యార్థినీ విద్యార్థులందరూ స్వాతంత్ర సమరయోధుల వేషాలు ధరించి వారి గురించి మాట్లాడి, సంస్కృతి కార్యక్రమాలతో అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ లికిత మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం గురించి వివరించాము సినిమా కూడా చూపించాము అని పిల్లలు ఎంతో చక్కగా దేశ నాయకుల వేషధారణలతో చాలా బాగా ప్రదర్శించారు అని



ముఖ్యంగా లశిత ఒకటో తరగతి నుండి భరతమాతగా సెల్ ఫోన్లను కాక ప్రకృతిని ప్రేమించండి అంటూ, ఒకప్పుడు అమ్మ చందమామను చూపిస్తూ అన్నం తినిపిస్తే ఇప్పుడు ఫోను చూస్తూ పిల్లలు అన్నం తింటు రేడియేషన్ కి బలైపోతున్నారని మళ్లీ బానిసలు అయిపోతున్నారు అంటూ చక్కటి సందేశాన్ని అందించింది. ఝాన్సీ లక్ష్మీబాయి లాగా లయశ్రీ, రాణి రుద్రమదేవి లా అజ్మ, బిఖాజీ కామ ల జోహిత, సరోజినీ నాయుడు లా మస్టిక, గాంధీ వలె జయనేష్, జాయ్ అంబేద్కర్ వలె, నాగ చైతన్య బాలగంగాధర్ తిలక్ వలె, మణివరన్ లాల్ బహుదూర్ శాస్త్రి వలె వేషధారణ చేసి వారి గురించి వివరించారు అని సుభాష్ చంద్రబోస్ గురించి టోనీ, అల్లూరి సీతారామరాజు గురించి సాత్విక్ చాలా చక్కగా వివరించారు అని విద్యార్థిని విద్యార్థులను ఎంతగానో ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శనలు బాగున్నాయి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అరుణ రాజేశ్వరి పూజ లక్ష్మి , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఈఎన్టీ డాక్టర్ గా డా. రవి తేజస్వి

♦ అవార్డు అందజేసిన జిల్లా కలెక్టర్



**ఇల్లందు, ఆగస్ట్ 15, ప్రజాజ్యోతి:** ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో ఈఎన్టి వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్న డా. రవి తేజస్వికి శుక్రవారం కొత్తగూడెంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ఈఎన్టి వైద్యురాలిగా అవార్డు అందుకున్నారు. ఈఎన్టి వైద్యురాలు డా. రవి తేజస్వికి ఉత్తమ ఈఎన్టి వైద్యురాలిగా అవార్డు అందుకోవటం పట్ల డిసీహెచ్ఎస్ డా. రవిబాబు, ఇల్లందు ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డా. హర్షవర్ధన్, ఆర్ యంఓ డా. రామ్ నివాస్, ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది, పట్టణ పుర ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు

• ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం



**చర్ల, ఆగష్టు 15: (ప్రజా జ్యోతి ) :** చర్ల మండలంలో శుక్రవారం చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో 2025ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థినీల వారి తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఆగష్టు 15స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ ఎస్ ఈ –మార్చి 2023 పరీక్షలలో స్కూల్ ఫస్ట్ మార్కులు సాధించి న ఇమ్మంది కుషను హర్షిత 518 మార్కులు ఈమె తల్లి ఓంద్రులు ఇమ్మంది రాంబాబు. ప్రసన్నకుమారి, స్కూల్ సెకండ్ మార్కులు సాధించిన రత్నాల సాయిమణి అపూర్వ 491 మార్కులు ఈ పాప తల్లిదండ్రులు శ్రీరామమూర్తి, వెంకటరమణలను ముత్తవరపు వేణునాధం–సత్యవతిల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీధర్ బాబు, పవన్ కుమార్ లు ఘనంగా సన్మానించారు విద్యార్థినులు ఇద్దరికీ నగదు పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ముత్తవరపు శ్రీధర్ బాబు చర్ల జి హెచ్ ఎస్ లో పూర్వ విద్యార్థి ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేసాడు. ప్రతిభను గుర్తించడం భవిష్యత్ లో జరగ బోయే 10వ తరగతి పరిక్షలలో అత్యుత్తమ మార్కు లు సాధించాలనే పట్టుదలను ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సాహించటం కోసం ఈ కార్యక్రమం ను ఎంచుకున్నట్లు శ్రీధర్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ముత్తవరపు పవన్ కుమార్, విద్యార్థులు , పాల్గొన్నారు.

## వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం

► రూ. 1లక్షను అందజేసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, ఆగస్టు 15, ప్రజాజ్యోతి:** ప్రజా సేవలో ఆర్యవైశ్యుల ఐక్యత మరొకసారి స్పష్టమైంది. ఇల్లందుకు చెందిన పేద ఆర్యవైశ్య మహిళ ఎల్లంకి రమాదేవికు తీవ్ర ఆరోగ్య సమస్య తలెత్తడంతో ఆమె చికిత్స కోసం స్థానిక ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ లు ముందుకొచ్చి చందాలు సేకరించారు. ఈ క్రమంలో సుమారు రూ.1 లక్ష మొత్తాన్ని స్థానిక కళాసీ బస్తీలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండప పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ఆమె కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్యవైశ్య మహిళకు ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ముందుండి విరాళాలు సేకరించి ఆర్థిక సాయం చేయడం సంతోషకరమన్నారు.ఎవరికైనా కష్టాలు వచ్చినప్పుడు మనం అందరం కలసి సహాయం చేయాలని, అలాంటి సహాయాలు, సేవలకు ముందు ఆర్య వైశ్యులు ఉంటారని, ఆర్యవైశ్యులు చూపిన ఐక్యత ప్రశంసనీయమైనదని కొనియాడారు. ముందుగా ఎమ్మెల్యే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, యువజన అధ్యక్షుడు అను, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, గౌరీశెట్టి పురుషోత్తం, కండె రమేష్, పల్లెర్ల చంద్రశేఖర్, కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు, కటకం బాలకృష్ణ, పసుమర్తి వాసు, చంద్రుపట్ల రోశయ్య, జొన్నల ఉపేంద్రనాద్ గుప్తా, గౌరీశెట్టి కృష్ణ, గౌరిశెట్టి నగేష్, బోనగిరి రమేష్, అర్వపల్లి గణేష్, దోకుపర్తి అంజయ్య, కొత్తగుండ్ల లక్ష్మణ్ రావు, లగడపాటి సత్యనారాయణ, తల్లాడ నాగేశ్వరరావు, సైఫా రాజశేఖర్, నూకల పుల్లారావు, మామిడాల భాస్కర్, డీబి. నాగేశ్వరరావు, దివ్వెల నాగేశ్వరరావు, కర్నాటి వెంకటేశ్వర్లు, చారుగుండ్ల రాజేశ్వరరావు, పుల్లకండ సుబ్బారావు, గ్రంథసిరి నరేందర్, పెద్ది కమలాకర్, కొత్తగుండ్ల కుమార్, తాటిపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఆళ్ళపల్లి. ఆగస్టు15. ప్రజాజ్యోతి :** ఆళ్లపల్లి మండల కేంద్రం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ఆఫీసులో ఎమ్మార్వో. శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వ వైద్యశాల డి డి ఓ సంఘమిత్ర హైస్కూల్ ప్రాంగణంలోనూ ప్రధానోపాధ్యాయులు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై సోమేశ్వర్. మర్కోడు పంచాయతీ ఆఫీసులో సెక్రెటరీ పుష్పరాజు. హై స్కూల్ లో హెచ్ఎం బాబులాల్ .హాస్టల్లోను. ప్రధానోపాధ్యాయులు. ప్రభుత్వ ఆఫీసులలోనూ.పాఠశాల.పలు వీధులలో మువ్వన్న జెండాలు అధికారులు నాయకులు గ్రామస్తులు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు .









## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఇల్లందు, ఆగస్ట్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జియం కార్యాలయంలో జియం వీసం కృష్ణయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జెకె కాలనీ సిఈఆర్ క్లబ్ లోను జాతీయ జెండాను ఆవిష్కరించి, సెక్యూరిటీ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, గాంధీజీ కళలు కన్న స్వరాజ్యాన్ని నెరవేర్చాలని తెలంగాణా లోని సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో ఘనీయంగా అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. అనంతరం గనులలో పనిచేస్తూ అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు సన్మానించారు. అదేవిదంగా సింగరేణి పాఠశాల మెరిట్ స్టూడెంట్ ను ఘనంగా సన్మానించారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చూపారులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రమ, ఎస్ఓటూ జియం రామస్వామి, కెఓసి పిఓ గోవింద రావు, జెకె ఓసి పిఓ ఎ. కృష్ణ మోహన్ రావు, ఏజియం (ఐఈడి) గిరిధర్ రావు, డీజియం (పర్సనల్) అజ్మీరా తుకారాం, డీజియం (సివిల్) రవి కుమార్, డీజీయం (యఫ్ అండ్ ఎ) మధు బాబు, డీజీయం (ఇ అండ్ యం) ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్, డీజియం (ఇ అండ్ యం) సిహెచ్పి క్రిస్టఫర్, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నేత మహబూబ్, సంక్షేమ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జెండాను ఆవిష్కరించిన మడత దండు సారయ్య



**ఇల్లందు టౌన్, ఆగస్ట్ 15, ప్రజాజ్యోతి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో జాతీయ జెండాను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏక్తా హౌస్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాల్వంచలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పాల్వంచ. (టౌన్). ఆగస్టు. 15. (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచ టౌన్ లోని దమ్మపేట సెంటర్ లో, బీజేపీ పార్టీ జిల్లా నాయకులు పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ శ్రీ మామిడిశెట్టి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రపంచంలో అగ్రశ్రేణి దేశాలతో సమానంగా దేశ రక్షణ వ్యవస్థను తీర్చిదిద్దిన ఘనత మోడీ గారిదేనని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, అనేక జాతీయ రహదారుల నిర్మాణం, అన్ని రాష్ట్రాలను సమానంగా అభివృద్ధి చేయడం, వందలాది సంక్షేమ పథకాలను అమలు చేయడం మోడీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు.పాకిస్తాన్ ఉగ్రవాద మూకలను ఎదుర్కొనేందుకు ఆపరేషన్ సిందూర్ పేరుతో శత్రు దేశంలో ఉన్న ఉగ్ర స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిన ఘనతను గుర్తుచేసి, దేశ భద్రత కోసం పనిచేస్తున్న భారత ఆర్మీకి వందనం తెలిపారు. “సబ్ కా సాత్ – సబ్ కా వికాస్ – సబ్ కా విశ్వాస్” నినాదంతో మోడీ గారు ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాలోత్ ప్రశాంత్ నాయక్, మాదారపు లక్ష్మణ్, లింగగిరి వెంకట్రామయ్య, సంతపల్లి గోపాల్, సొంద్ సాహెబ్, రామ్ చరణ్, కిట్టు, రాము, విజయ్, సురేష్, నరేష్, నరేందర్, వెంకటేష్, శ్రీను, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

► 60 మంది పేద మహిళలకు చీరల పంపిణీ



**మణుగూరు ఆగస్ట్ 15, ప్రజా జ్యోతి :** పట్టణంలోని వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, వాసవీ వనితా వైభవం అధ్యక్షురాలు బొగ్గవరపు అంజలి లు జండా ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించి దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 60 మంది నిరుపేదలకు, మున్సిపాలిటీ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద జరిగే కార్యక్రమాలకు పుర ప్రజ లు హాజరై వాసవీ క్లబ్ సేవలను గౌరవించడం అభినందనీయం అన్నారు. ఇటీవల మణుగూరు పట్టణంలో ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, వర్తక సంఘం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, కంకటాల సాయి, ఐపీసీ బండారు నరసింహారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరి శేషు బాబు, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, చిత్తలూరి రమేష్, వడియాల ప్రభాకర్, సుగ్గల భాను, వెచ్చా చంద్ర శేఖర్, మోహన్ రావు, బొడ్డు పుల్లారావు, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం



**పాల్వంచ(రూరల్),ఆగష్టు 15,ప్రజా జ్యోతి:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి 79వ స్వాతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చెన్నకేశవరావు,ఏపీవో రంగా,ఏఈ శ్రీనివాస్,కార్యాలయ సూపర్డెంట్ సుధా లక్ష్మి,వీరబాబు,రోహిణి,లక్ష్మణ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

››› ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న-రవి

శుక్రవారం నాడు జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాల్వంచ మండల పరిధిలోని పంచాయతీలలో ఉత్తమ కార్యదర్శి ఉద్యోగి అవార్డు ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదగా, అందుకున్న తోగ్గూడెం కార్యదర్శి రవి,కార్యదర్శి రవి ని తోటి ఉద్యోగుల ఆదర్శంగా తీసుకొని పని చేయాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి,అభినందించడం జరిగింది.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**టేకులపల్లి,ఆగష్టు15,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలో శుక్రవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బైరు మల్లేశ్వరి ,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లంకపల్లి వీరభద్రం,పోలీసు స్టేషన్లో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ ఆలకుంట రాజేందర్ , సొసైటీ కార్యాలయంలో,రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఆయా పార్టీల అధ్యక్షులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జెండా పండుగ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వ అధికారులు కార్మికులు ప్రతి ఒక్కరూ వారి ఇండ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయనాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు,సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.







## పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

► శ్రీ మహావిష్ణువు దశావతారాలలో ఈ-చాంప్స్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన






**పాల్వంచ. (టౌన్), ఆగస్ట్. 15. (ప్రజా జ్యోతి ):** స్థానిక నెహ్రూనగర్, పాల్వంచ నారాయణ పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థిని విద్యార్థుల కోలాహలాలతో ఘనంగా జరిగాయి. ఖమ్మం నారాయణ పాఠశాలల ఏజీఎం రాంకీ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల పాల్వంచ శాఖ ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు మొదటగా అగ్ని, పృథ్వి, నాగ్, త్రిశూల్ హౌస్ విద్యార్థుల బృందం నుండి గౌరవ వందనం స్వీకరించి, త్రివర్ణపతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ స్వాతంత్ర ఉద్యమ వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, మన భారతదేశ ప్రతిష్టను మరింత ఇనుమడింప జేసేందుకు నేటి తరం విద్యార్థులు కంకణం కట్టుకొని కృషి చేయాలనీ, ఆగస్టు 15వ తేదీ ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు అని ప్రపంచంలో ఎక్కడున్నా ప్రతి భారతీయుడు ఒక పం డుగలా జరుపుకుంటారని తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తితో కూడిన పాటలు, ప్రసంగాలు, ఈ టెక్నో విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమంలో ఈ చాంప్స్ విద్యార్థులు మత్స్యావతారంలో భా స్వాన్ , కూర్మావతారంలో జ్ఞాన దీపక్, వరాహావతారంలో గమని, నరసింహావతారంలో జైదీప్, వామనావతారంలో లలితేష్, పరశురామావతారంలో ప్రణీత్, రామావతారంలో సాయి చేతన్, కృష్ణావతారంలో దిశాల్, బుద్ధావతారంలో రెమో జోష్, కల్క్యావతారంలో సాయి వర్షిత్ శ్రీ మహావిష్ణువు దశావతారాలతో తమ అద్భుత ప్రతిభతో ఆహుతులను అలరించి, మరో ప్రపంచంలోకి తీసుకెళ్లారు. ఈకిడ్స్ విద్యార్థుల ఫాన్సీ డ్రెస్ పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందచేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు, అకడమిక్ డీన్ రామ కృష్ణ , ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ , ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ, 10వ తరగతి ఇంచార్జి సుజిత్, ఉపాధ్యాయులు రమేష్ బాబు, దీప్తి, రవీంద్ర, ప్రసాద్, తేజస్వి, రహీమా, కళ్యాణి, శైలజ, శ్రీలత, ఉషా, అలియా, జాహ్నవి, ముస్కాన్, కావ్య, అఖిల, శ్రావణి, మహేష్ ఏవో వీరా, పీఈటి వినయ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుక



**చర్ల, ఆగష్టు 15 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ చర్ల మండల కార్యాలయం ఆవరణలో 79.వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నూప రమేష్ జాతీయ జెండా ను ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ దేశ భక్తిని. అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం ప్రతీ భారతీయుడు గర్వించ దగిన అంశం అని ఆయన అన్నారు. స్వీట్లు పంచిన అనంతరం భారత్ మాతా కీ జై. జై జవాన్ జై కిసాన్ అంటూ ప్రధాన వీధుల గుండా భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమం లో జిల్లా కార్య వర్గ సభ్యులు గునూరి రమణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫహీం, ప్రధాన కార్యదర్శి ఇర్పా సుబ్బారావ,ముత్తారపు శ్రీనివాస చారి,బందా మధు,చింతూరి విశ్వనాథ్, కుప్పా మాధవరావు, మండల ఉపాధ్యక్షులు గంజి వెంకట్, వెంబడి హరినాథ్ , సుక్క శివ, మల్లెల ప్రశాంత్ ,కనితి సోమరాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పరిదిలోని 78 వ బూత్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వాతంత్ర్య పోరాటం లో అమరులైన స్వాతంత్రోద్యమ నాయకులను స్మరించుకోవడం జరిగినది.అలాగే ఆపరేషన్ సిందూర్ విజయం గురించి, కేంద్ర ప్రభుత్వ పధకాలను వివరించడం జరిగింది.అనంతరం మిటాయిలు, చాక్లెట్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్ర గుంట క్రాంతి కుమార్,మాజీ మండల అధ్యక్షులు నక్కా కన్నా రావు,సీనియర్ నాయకులు సాధం లోకనాధం, శ్రీధర రామ చంద్ర రావు, దినసరపు తరుణ్ రెడ్డి, పుగాకు పూర్ణ చందు,బత్తుల వెంకటేశ్వర్లు,చిడెం గోపి, ఆలెం సమ్మయ్య,కొండేటి చంద్ర శేఖర్,బీబీసి జిల్లా కార్యదర్శి ,గుమ్మల వేణు, కుమార స్వామి,కల్లూరి నవదీప్,నాగరాజు,జి.రామారావు,ప్రేమ్,యు.రామారావు తదితరులు పాల్గొన్నారు .

## అంగన్వాడి సెంటర్ స్థల దాతలను సన్మానించిన ఎం.ఈ.ఓ.



**జూలూరుపాడు, ఆగష్టు 15(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పరిధి లోని మాచినపేటతండా (జేత్యా తండా )గ్రామానికి అంగన్వాడి సెంటర్ కు గత కొంతకాలంగ స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు అయితే అంగన్వాడీ సెంటర్ కు స్థలం ఇచ్చిన దాతలు లకావత రమేష్ సునీత దంపతులను అంగన్వాడి స్కూల్ ఆవరణలో ఎంఈఓ జుంకీ లాల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాంబాబు, సూర్య,సురేష్,లలిత,లు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం

► పిల్లలకు బ్యాగ్స్,వాటర్ బాటిల్స్ వితరణ చేసిన పోతురాజు రామయ్య





**పాల్వంచ(రూరల్), ఆగష్టు 15,ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని పాండురంగాపురం ఉమ్మడి గ్రామపంచాయతీలు అయినటువంటి ఇల్లందులపాడు తండా గ్రామపంచాయతీ,నర్సంపేట గ్రామపంచాయతీలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోతురాజు రామయ్య హాజరువడం జరగగా.స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్కూల్లో చదువుతున్నటువంటి 56 మంది పిల్లల అందరి కీ తాను స్కూల్ బ్యాగులు,వాటర్ బాటిల్స్ వితరణ చేయడం జరిగినది.పోతురాజు రామయ్య మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని కొనియాడారు.ఎంతోమంది మహనీయులు ప్రాణాలు పడంగపెట్టి వాళ్ళ త్యాగాల మూలంగా సాధించుకున్నటువంటి స్వాతంత్ర దినోత్సవ రోజున తన మనస్ఫూర్తిగా పిల్లలందరికీ స్కూల్ బ్యాగ్స్,వాటర్ బాటిల్స్ వితరణ చేసి,జై బోలో భారత్ మాతాకీ అనే నినాదంతో తన ప్రసంగాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ బుచ్చయ్య, జక్కుల రమేష్,భూక్యా రమేష్,గుగులోత్ సక్రి,కొర్ర అరుణ,కొర్ర సునీత,గుగులోతు పద్మ,తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మసీదులో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ

**టేకులపల్లి,ఆగష్టు15,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని బైతుల్లా మసీదులో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు,చాక్లెట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అజీం, హనీఫ్, ఖాజా, సుభాన్ అలీ, నయీమ్ తదితర ముస్లిం పెద్దలు,పిల్లలు పాల్గొన్నారు.



# అన్నపురెడ్డిపల్లి కేంద్రానికి మూడు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు





**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 15 ,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రానికి గర్వకారణంగా మూడు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు వరించాయి.ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు గ్రహీతగా పాండ్య శంకర్ రావు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.ఉత్తమ రేషన్ షాప్ డీలర్ మరియు జీసీసీ పెట్రోల్ బంక్ నిర్వాహకుడు గా సేవలందిస్తున్న బాలు నాయక్ ఐటీడీఏ పీవో రాహుల్ చేతుల మీదుగా ప్రశంస పత్రం స్వీకరించారు.ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా శ్రీనివాస్ , విఆర్ఎగా ప్రారంభించి గత రెండు సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ గా అంకితభావంతో పనిచేస్తూ అందరికి అందుబాటులో ఉండడం ద్వారా జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా ఘన సత్కారం పొందారు.అన్నపురెడ్డిపల్లి నుండి ఒకే రోజున ముగ్గురు వ్యక్తులు జిల్లా స్థాయిలో ఈ గౌరవాలు అందుకోవడం స్థానిక ప్రజలకు ఆనందాన్ని కలిగించింది.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బూర్గంపహాడ్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని వాడవాడలా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, పోలీస్టేషన్లో ఎస్సై మేడా ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి, సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో శంకర్, సారపాక పంచాయతీ కార్యాలయంలో ఈవో కంది మహేష్, పశువైద్యశాలలో పశువైద్యాధికారి భాస్కర్, మోరంపల్లిబంజర్ పశువైద్యశాలలో రాజేందర్, ఐటీసీ కర్మాగారంలో యూనిట్ హెడ్ శైలేందర్కుమార్ సింగ్, గేట్ వద్ద గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, కార్మిక సంఘాల నాయకులు జెండా ఆవిష్కరణలు చేశారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో, పాఠశాలలు, కళాశాలల్లో జెండాను ఆవిష్కరించి పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాటు మండలవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో సర్పంచ్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో అధికారులు, పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ జెండాలను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యదర్శులు, పాఠశాల, కళాశాల యాజమాన్యాలు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు నాడు జోరుగా మద్యం అమ్మకాలు

- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు



**భద్రాచలం, ఆగస్టు 15,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో పంద్రాగస్టు వేడుకల్లో జోరుగా మద్యం అమ్మకాలు జరిగాయి. పట్టణంలోని చర్ల రోడ్తో పాటు ఐటీడీఏ రోడ్, టెంపుల్ రోడ్, పలు కాలనీల్లో, ప్రధాన రహదారిలో బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో ఇలా వ్యాపారులు తమ లాభాపేక్ష కోసం బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు జరుపుతుండటం పట్ల ప్రజలు అసహనానికి గురవుతున్నారు. మద్యం దుకాణాల నుంచి బెల్టుషాపు యజమానులకు ఒకరోజు ముందుగానే పెద్ద ఎత్తున మద్యం బాటిళ్లు విక్రయించారని దీంతో బెల్టు యజమానులు వాటిని నిల్వచేసుకుని షాపుల వద్ద బహిరంగంగానే మందుబాబులకు విక్రయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం వారిపై కన్నెత్తి చూసిన పాపాన పోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు బెల్టుషాపులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సిందే.

## చెరువు కట్టలపై జాతీయ పతాకం ఎగరవేత



**టేకులపల్లి,ఆగష్టు15,ప్రజాజ్యోతి:** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా అమృత్ సరోవర్ పథకంలో భాగంగా శుక్రవారం టేకులపల్లి మండలం గొల్లపల్లి, ప్రగళ్లపాడు, కోయగూడెం గ్రామ పంచాయతీలలో ఉన్న చెరువు కట్లల పై జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ముఖ్యంగా గొల్లపల్లిలోని సాయమ్మ చెరువు కట్టపై జాతీయ పతాకాన్ని టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కుమారి బైరు మల్లేశ్వరి జాతీయ పతాకాన్ని ఎగురవేసినారు.కట్టపై మొక్కలు నాటినారు. అదేవిధంగా గ్రామ పెద్దయిన రాంజీ ని ఎంపీడీవో శాలువాతో సత్కరించినారు. చెరువు ఆయకట్టుదారులకు గ్రామ పెద్దలకు నీటి సంరక్షణ కై తీసుకోవలసిన కార్యక్రమాలను వారు వివరించారు. అదేవిధంగా ప్రగళ్లపాడులోని సాంబయ్య కుంట వద్ద జాతీయ పతాకాన్ని ఏపీవో శ్రీనివాస్ కోయగూడం నందు గల వెంకటప్పయ్య చెరువు వద్ద ఈసీ తిరుపతయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు మండల పంచాయతీ అధికారి జేఎల్ గణేష్ గాంధీ, ఏపీవో శ్రీనివాస్, ఈసీతిరుపతయ్య, కార్యదర్శులు కృష్ణచైతన్య, సతీష్వసంతరావు లు టిఏలు స్వప్న, భీముడు,ఎఫ్ఏ లు బాలాజీ, సాగర్, రామ్ చందర్ లు, చెరువు ఆయాకట్టదారులు, గ్రామ పెద్దలు,మహిళా సంఘాలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం తహసీల్దార్ కు ఉత్తమ తహసీల్దార్ గా ప్రశంసాపత్రం

**భద్రాచలం, ఆగస్టు 15,ప్రజాజ్యోతి :** భద్రాచలం తహసీల్దార్ గా పనిచేస్తున్న డి వెంకటేశ్వర్లు కు పంద్రాగస్టు సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా శుక్రవారం ఉత్తమ తహసీల్దార్ గా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ గా పని చేస్తున్న బుద్ధా నరసింహారావు కూడా ఉత్తమ ఆర్ ఐ గా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు .తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ,ఆర్ ఐ లు సిబ్బంది తో కలిసి ప్రజల నుండి వచ్చే అర్జీలు ,మీసేవ నుండి వచ్చే సర్టిఫికెట్స్ పై సత్వరమే స్పందించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందజేస్తు భద్రాచలం ప్రజల మన్నలను పొందారు .వారి సేవలను గుర్తించిన కలెక్టర్ ఉత్తమ తహసీల్దార్ ,ఆర్ ఐ లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.రెవిన్యూ సిబ్బంది ,భద్రాచలం పట్టణ ప్రజలు ,ప్రముఖులు ,రాజకీయ పార్టీ నాయకులు అభినందించారు.



## కొరకట్ పాడులో నూతన నిర్మిత పాఠశాల ప్రారంభం



**చర్ల, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి ) :** చర్ల మండలంలోని మారుమూల అటవీ ప్రాంత గ్రామమైన కొరకట్ పాడు గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన పాఠశాల ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరిగింది. హైదరాబాద్ కు చెందిన కొంతమంది ఇంజనీరింగ్ విద్యార్థులు స్ట్రీట్ కాజ్ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ పేరుతో ఎన్ జి వో సంస్థను స్థాపించి మారుమూల గిరిజన గ్రామాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సేవా కార్యక్రమంలో బాగంగా రెండు లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో మండల పరిషత్ ప్రాదమిక పాఠశాలను నిర్మించారు. నూతనంగా నిర్మించిన పాఠశాలను సంస్థ సభ్యులు తేజిశ్వారామ్, సాత్విక్ కొండూరి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రారంబించారు. గ్రామంలోని పాఠశాలలో 1 నుండి 5 వ తరగతి వరకు 40 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా ఇన్నాళ్లు వీరంతా చిన్న రేకుల షెడ్డులో చదువులను నేర్చుకునే వారు. ఈ విషయం పాఠశాల ప్రదానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు ద్వారా తెలుసుకున్న యువ ఇంజనీర్లు పక్కాగా పాఠశాలను నిర్మించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ ఖర్చులను తగ్గించుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఆ నగదు ఉపయోగించడం అబినందనీయమని అన్నారు. స్ట్రీట్ సాస్ సంస్థ సభ్యులు తేజిశ్వారామ్, సాత్విక్ లు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ఉంటూ విద్యాభ్యాసం చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగ పరుచుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామపెద్ద రవ్వ మూకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసాపత్రాలు అందుకున్న ఆలయ ఉద్యోగులు




**భద్రాచలం, ఆగస్టు 15,ప్రజా జ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో పనిచేస్తున్న ఆలయ ఉద్యోగులు పంద్రాగస్టు సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా శుక్రవారం ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఏఈవోగా పనిచేస్తున్న భవానీ రామకృష్ణారావు, అర్చకులు ఎస్.శ్రీనివాసచారి, జూనియర్ అసిస్టెంట్ ఆర్.శ్రీకాంత్, వేదపండితులు ఎం.రవికుమార్ శర్మ, కంప్యూటర్ ఆపరేటర్ ఎం.సునీతలు కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకోగా వారిని ఆలయ ఈవో రమాదేవి అభినందించారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ

**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 15,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్య బలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మూర్తులకు బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు



## ప్రసంసాపత్రం అందుకున్న రేంజర్ రవికిరణ్



**ములకలపల్లి, ఆగస్టు 15, ప్రజాజ్యోతి:** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జరిగిన వేడుకలలో జిల్లా అటవీ శాఖాధికారి కిష్టా గౌడ్ చేతుల మీదుగా ములకలపల్లి మండల అటవి క్షేత్రాధికారి రవికిరణ్ ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రముఖులు, అటవీ శాఖ సిబ్బంది, అధికారులు రవికిరణ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశ రక్షణ వ్యవస్థను తీర్చిదిద్దిన ఘనత ప్రధాని మోడిదే



- బిజెపి మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్ నాయక్.

**ములకలపల్లి, ఆగస్టు 15, ప్రజాజ్యోతి:** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు గూగులోతు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రపంచంలో అగ్రశ్రేణి దేశాలతో సమానంగా దేశ రక్షణ వ్యవస్థను తీర్చిదిద్దిన ఘనత మోడీ దేశాన్ని అన్నారు గ్రీన్ ఫీల్డ్ హైవేలు అనేక జాతీయ రహదారుల నిర్మాణం అన్నిరాష్ట్రాలను సమానంగా అభివృద్ధి చేయడం వందలాది సంక్షేమ పథకాలను అమలు చేయడం మోడీ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని వివరించారు. సబ్ కా-సాద్ సబ్ కా వికాస్ సబ్ కా -విశ్వాస్ నినాదంతో మోడీ ప్రజల మన్యానలు పొందుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు పూనెం నవీన్ కుమార్, అత్యం మణికంఠ సాయి, బానోత్ మల్లేష్, పద్దం బుజ్జి, శిశు మందిర్ ఉపాధ్యాయ బృందం రాజేంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న వ్యవసాయ శాఖ అధికారులు



**ములకలపల్లి, ఆగస్టు 15, ప్రజాజ్యోతి:** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో మండల వ్యవసాయాధికారి అరుణ్ బాబు, పొగళ్ళ పల్లి క్లస్టర్ ఏఇఓ రాహుల్ గాంధీ లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, పలువురు నాయకులు, మండల ప్రముఖులు, రైతులు ఏవో అరుణ్ బాబు, ఏ ఈ ఓ రాహుల్ గాంధీ లకు శుభాకాంక్షలు తెలిపారు.

## పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే జారె

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- విలువలతో కూడిన విద్యను అందించాలి ఎమ్మెల్యే జారే.



**ములకలపల్లి, ఆగస్టు 15, ప్రజాజ్యోతి:** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని ఏకలవ్య పాఠశాల , కమలాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల లో జరిగిన శుక్రవారం జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. తొలుత మండల పరిధిలోని మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర్య దినోత్సవ తీరుతెన్నులను విద్యార్థులకు వివరించారు. మహనీయుల త్యాగనిరతితో స్వాతంత్ర్యం వచ్చిందని, ప్రతిఒక్కరూ మహాత్మగంధీ, పండిట్ జవహర్లాల్ నెహ్రూతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ పోరాటంలో సమిధలైన మహనీయులను స్మరించుకోవాలన్నారు. వెనుబడిన ప్రాంతంలో విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుటన్నారని అధ్యాపకులు తమ దగ్గర ఉన్న ప్రతిభను దాచుకోకుండా వారికి తీర్చిదిద్దాలని, నాణ్యమైన విద్యలు అందించాలని సూచించారు. అలాగే మండల కేంద్రమైన ములకలపల్లి రైతువేదికలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని కమలాపురం ఆశ్రమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమీటీ ఉపాధ్యక్షుడు కణితి లక్ష్మణ్ రావు, కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు,నాయకులు బత్తుల అంజి, కారం సుదీర్ కుమార్,తిరుపతిరెడ్డి,మడకం చిరుమప్ప,అవినాష్,శనగపాటి రవి,సుమిత్,కౌలురి ప్రసాద్,నవీన్,ముదిగొండ శివ,వెలకం వెంకటేష్ ,గుర్రం జయసుధ,సురభి రాజేష్,మడకం సురేష్,వాడే శేషగిరి, మండలంలోని పలు శాఖల అధికారులు, నాయకులు, ఏకలవ్య పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎందరో సమరయోధుల పోరాటాల విజయం : రుక్మాంగదర్ బండారి





**కొత్తగూడెం, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** 79 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ కూలినలైన్ స్కూల్, ఫుడ్ కోర్టు ఆధ్వర్యంలో జరిగిన స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. తదనంతరం బండారి మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పూనరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు హరిబాబు, గణేషు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మునిగ సుజాత, ఆర్పి వరాల రాజ్యలక్ష్మి, ఫుడ్ కోర్టు మహిళలు, వార్డు ప్రజలు రాజు పంది, ఖాళీ, కుమార్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ కిడ్స్ స్కూల్లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పాల్వంచ(రూరల్), ఆగష్టు 15,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, పాండురంగాపురం గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మాస్టర్ మైండ్స్ కిడ్స్ స్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వాతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు ప్రిన్సిపల్ జి,రాజు వివరించారు,అదేవిధంగా 79వ స్వాతంత్ర దినోత్సవన స్కూల్ లో పిల్లలతో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి,స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, తదితరుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎక్సైజ్ కానిస్టేబుల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఆగష్టు 15, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ లో, ఎక్సైజ్ స్టేషన్ విధుల్లో ప్రభుత్వం నిషేధిత గంజాయి,గుడుంబా, మాదకద్రవ్యాల రవాణా చేస్తున్న నిందితులను పట్టుకొని ప్రభుత్వంచే శిక్ష పడే విధంగా కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ గౌడ్ కు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొన్న అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిపిఈఓ ఎస్. జానయ్యల చేతుల మీదుగాఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ గౌడ్ ప్రశంస పత్రం అందుకున్నారు. ఉన్నతాధికారులు,తోటి సిబ్బంది రామకృష్ణ గౌడ్ అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**జూలూరుపాడు, ఆగష్టు 15(ప్రజా జ్యోతి ):** జూలూరుపాడు మండలంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులు నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ, కృష్ణుని, గోపికల వేషధారణలు ధరించి అలరించారు. ఈ సందర్భంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ శారదాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ కలిగి, చదువును కష్టపడుతూ కాకుండా ఇష్టపడుతూ చదవాలన్నారు. అదేవిధంగా కృష్ణాష్టమి పండుగ యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. కృష్ణాష్టమి వేడుకలు ముందస్తుగా చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళిక ఏర్పరచుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన హుస్సేన్, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు ఆరెబోయిన నాగలక్ష్మి, అశోక్ కుమార్, నరసింహారావు, ఆరెబోయిన సరిత, సత్యవతి, నభీన , అనిత, దుర్గ భవాని, సరిత, నవ్య, పావని, ప్రశాంతి, విద్య, వీణ, విజయ, కళ్యాణి, నందిని, రమేష్, మణిదీప్, అరుణ, రిచిత, స్వాతి, అరుణ, స్వాతి, విద్యార్థిని, శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సూది రెడ్డి నాగిరెడ్డి ఉన్నత పాఠశాల నరసాపురం విద్యార్థులకు నగదు బహుమతుల పరంపర





**భద్రాచలం ,ఆగష్టు 15,ప్రజాజ్యోతి :**79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సూది రెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురంలో శుక్రవారం నాడు ఘనంగా జరుపుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బెక్కంటి శ్రీనివాసరావు గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, స్వాతంత్రం సాధించుకోవడంలో దేశ నాయకులు ఏ విధంగా కృషి చేశారో ప్రస్తుతం ఉన్న విద్యార్థులు తెలుసుకోవాలని, వారిని స్ఫూర్తిగా తీసుకొని అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించడమైనది. అనంతరం గత మార్చి 2025 లో జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను పలువురు గ్రామ పెద్దలు అందజేశారు. పాఠశాల స్థల మరియు భవన నిర్మాన దాతలు కీర్తిశేషులు శ్రీ సూది రెడ్డి నాగిరెడ్డి, శ్రీమతి ఆదిలక్ష్మమ్మ లా జ్ఞాపకార్థమువారి మనుమడు శ్రీ సూది రెడ్డి ప్రదీప్ రెడ్డి ,సూది రెడ్డి స్వాతి లు విద్యార్థులకు పదివేల రూపాయల నగదు బహుమతులను అందజేశారు. పదవ తరగతి పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం నుంచి 553 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచిన బచ్చలకూర డింపుల్ అనే విద్యార్థికి మూడువేల ఐదు వందల రూపాయలను, ఇదే తరగతి నుండి 548 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన గంట్ల నిశాల్ కు మూడువేల ఇదువందల రూపాయలను, తెలుగు మీడియం నుండి 526 మార్కులతో మండల టాపర్ గా నిలిచిన యానబోయిన శ్రావ్య అనే విద్యార్థికి మూడువేల రూపాయలను ప్రోత్సాహక బహుమతిగాఅందజేశారు. రావులపల్లి నాగభూషణం రావులపల్లి సుశీలమ్మ లా జ్ఞాపకార్థము వారి కుమారులైన శరావులపల్లి రాంప్రసాద్ రావులపల్లి రవి లు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఐదువేల రూపాయలను అందజేశారు. ఇంగ్లీష్ మీడియం నుంచి స్కూల్ టాపర్ గా నిలిచిన బచ్చలకూర డింపుల్ కు రెండువేల రూపాయలను, ద్వితీయ స్థానంలో నిలిచిన గంటల నిశాల్ కు రెండువేల రూపాయలను, తెలుగు మీడియంలో మండల టాపర్ గా నిలిచిన యానబోయిన శ్రావ్యకు వెయ్యి రూపాయలను ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. పాఠశాలలోని జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ పి.విజయ బాబు డాక్టర్ యాదవి జయంతి జ్ఞాపకార్థము ఐదువేల రూపాయలను నగదు బహుమతిగా అందజేశారు. ఇంగ్లీష్ మీడియం నుండి స్కూల్ టాపర్ గా నిలిచిన బచ్చల కూర డింపుల్ కు రెండువేల ఇదువందల రూపాయలను, తెలుగు మీడియం నుండి టాపర్ గా నిలిచిన యానబోయిన శ్రావ్యకు రెండువేల ఐదువందలను ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు.. కీర్తిశేషులు శ్రీ రావులోజు సత్యనారాయణ ( చిన్న అరుణాచలం క్షేత్ర స్థలధాత ) గారి జ్ఞాపకార్థం వారి కుమారులు ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరు విద్యార్థులకు బంగారు పతకాలను ప్రధానం చేశారు. ఇంగ్లీష్ మీడియం నుండి టాపర్ గా నిలిచిన బచ్చలకూర డింపుల్ కు మరియు తెలుగు మీడియం నుండి టాపర్ గానే నిలిచిన యాన పోయిన శ్రావ్యకు బంగారు పతకాలను అందజేయడం జరిగింది.

**నవంబర్ 14నఆటల పోటీలకు పదివేలు...**

ఈ సమావేశంలోనే ఈ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జరిగే నవంబర్ 14 బాలల దినోత్సవం నాడు జరపబోయే ఆటల పోటీలకు బహుమతుల ప్రధానం చేయుటకు వీలుగా పదివేల రూపాయలను విరాళముగా ఇస్తానని శ్రీ రావులపల్లి రవి గారు ప్రకటించారు. గ్రామ పెద్దలు నరసింహ చారి మాట్లాడుతూ విద్యార్థులలో సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి ని పెంపొందించాలని అందుకుగాను ప్రోత్సాహక బహుమతిగా వెయ్యి రూపాయల నగదు బహుమతినికూడా ప్రకటించారు. పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి పూజారి రత్నకుమారి కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హర్షద్వానాల మధ్య తెలియజేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మధుసూదన్ రావు,శేషయ్యలు విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలకు సంబంధించిన విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులందరికీ మిఠాయిల పంపకంతో సమావేశం ముగిసింది.

## వాడవాడలా మెరిసిన మువ్వన్నెల జెండా

- స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్న విద్యార్థులు.



**అశ్వారావుపేట, ఆగస్ట్ 15, ప్రజాజ్యోతి:** నియోజకవర్గవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంబురాలు అత్యంతవైభవంగా జరిగాయి. పట్టణం, పల్లె అనే తేడాలేకుండా త్రివర్ణ జెండాలు రెపరెపలాడుతూ ఎగురుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు ఇలా ప్రతి ఒక్కరు సంతోషముగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపు కుంటు స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని జెండాను ఆవిష్కరించారు.పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలలు, సంఘాలు, సంస్థలు ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగ రంగవైభవంగానిర్వహించారు. లక్ష్మీగణపతిఆలయం ఎదురుగా ప్రెస్ క్లబ్ అశ్వా రావుపేట సభ్యులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమలశెట్టి అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఎస్ కే వలిపాషా ఆధ్వర్యంలో ఆహ్లాదకరంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## ఘనంగా జిల్లా ఎస్పీ జన్మదిన వేడుకలు



**జూలూరుపాడు, ఆగష్టు 15(ప్రజా జ్యోతి):** జూలూరుపాడు మండల కేంద్రంలో జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ప్రక్కన ఉన్న గుత్తి కోయ ప్రజల దగ్గర ముఖ్యఅతిథిగా జూలూరుపాడు హెడ్ కానిస్టేబుల్ దయానంద్ హాజరై కేక్ కట్ చేసి , పండ్లు , దోమ తెరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు తో పాటు ఈ కార్యక్రమంలో శిరంశెట్టి వినోద్, మోదుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేవకు సత్కారం

- ఐటీడీఏ పీవో రాహుల్ చేతి మీదిగా బండారి రజనీ కాంత్ సత్కారం.



**కొత్తగూడెం, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ కాంట్రాక్టు విభాగాల్లో ఉత్తమ సేవలు చేసినఉద్యోగులకు పలు సేవ పురస్కారాలను ఐటీడీఏ పీవో రాహుల్ అందించారు. అనంతరం ఉద్యోగులను శాలువాతో సత్కరించారు. గత 20 సంవత్సరాలుగా విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న బండారి రజినీకాంత్ తాను చేస్తున్న సేవా కు గాను ఐటీడీఏ పీవో నుంచి సేవా పురస్కార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రజినీకాంత్ ని అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు అభినందించారు.

## తపాలా కార్యాలయంలో ఎగరని జాతీయ జెండా



**టేకులపల్లి,ఆగష్టు15,ప్రజాజ్యోతి :** దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటిన వేళ టేకులపల్లి మండలం కేంద్రంలో సెంట్రల్ తపాలా కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు నోచుకోలేదని టేకులపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు కార్యాలయానికి రాకపోవడం కనీసం తలుపులు తీయకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపి ఉద్యోగులకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా ఇలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపకపోవడం ఏమిటని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

## టేకులపల్లిలో నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

- గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి
- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ .



**టేకులపల్లి, ఆగష్టు 15, ప్రజాజ్యోతి:** మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.... కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రభుత్వంలోనికి వచ్చిదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. మండలంలోని 36 పంచాయతీల్లోని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, స్థానిక సంస్థలో బీఆర్ఎస్ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, అధికార ప్రతినిధి బానోత్ కిషన్, ఉపాధ్యక్షుడు బానోత్ రామానాయక్, మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.